ప్రజాశక్తి

సోమవారం 6 మే 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మారుతున్న సమీకరణలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక సంస్థల్లో వైసిపి బలానికి గండి

గతనెల మాచర్లలో పలువురు వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్న సందర్భం

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వైసిపిలో తీవ్ర గందరగోళం పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రధానంగా స్థానిక సంస్థలకు చెందిన ప్రజా ప్రతినిధులు అనేక మంది వైసిపి నుంచి టిడిపిలోకి చేరుతున్నారు. దీంతో సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు ముందే స్థానిక సంస్థల్లో బలబలాలు మారిపోతున్నాయి. దీంతో రాజకీయ సమీకరణలు కూడా మారుతున్నాయి. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినాతోపాటు ఇప్పటివరకు 8 మంది జెడ్‌పిటిసిలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. పలువురు ఎంపిపిలుకూడా పార్టీకి గుడ్‌బై చెప్పారు. దీంతో మండల పరిషత్‌లలో కూడా బలబలాలు మారిపోతున్నాయి. అమరావతిలో ఎంపిపి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కూడా వైసిపిని వీడారు. గుంటూరు కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్ సజీలాతోపాటు దాదాపు 8 మంది కార్పొరేటర్లు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. దీంతో కార్పొరేషన్‌లో ఈసారి సమావేశం జరిగితే వైసిపిబలం పూర్తిగా తగ్గిపోయి టిడిపిపై చేయి సాధించే అవకాశం ఉంది. తెనాలి, చిలకలూరిపేటతో పాటు మునిసిపాలిటీలలో కూడా కౌన్సిలర్లు పలువురు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. పార్టీకి చెందిన సీనియర్ నేతలంతా ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండంతో ఎన్నికలలో ఆ పార్టీ విజయావకాశాలపై ప్రతికూల ప్రభావం కన్పిస్తోంది.

పల్నాడు జిల్లాలో నర్సరావుపేట సిట్టింగ్ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరడంతోఆయనతో సన్నిహితంగా ఉన్న పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు కూడా టిడిపిలో చేరారు. ప్రస్తుతం ఆయన నర్సరావుపేట లోక్‌సభకు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. స్థానిక సంస్థలలో బలంలేని టిడిపికి ఆయన వల్ల బలం పెరిగింది. అలాగే వైసిపి నుంచి ఎమ్మెల్సీగా ఉన్న జంగా కృష్ణమూర్తి ఆ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరడంతో ఆయనతో పాటు

▶ 2లో

ఆటోనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

రూ.10 లక్షల ఆస్తి నష్టం - టిడిపి,వైసిపి మధ్య రాజకీయ దుమారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఆటోనగర్‌లో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దాదాపు రిపేరుకు వచ్చిన 70 కార్లు, దుకాణాలు, ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ వాహనాలన్నీ దాదాపుగా విడివిడిగా స్పేరు పార్టులుగా మార్చి విక్రయించేందుకు ఇక్కడికి వచ్చినట్టు సమాచారం. నష్టం దాదాపు రూ.10 లక్షల వరకు ఉంటుందని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. లేదా వేసవి తీవ్రత వల్ల వ్యర్థపదార్థాలతో నిర్లక్ష్యంగా వేసిన నిప్పు వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు.

ఆటోనగర్‌లో రెండ్రోజులుగా వ్యాపారులు, కార్మికులు, ఇతర

▶ 2లో

వడదెబ్బతో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-ఈపూరు

వడదెబ్బ తగిలి మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన ఈపూరులో ఆదివారం జరిగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నివాసం ఉంటున్న తిరువాయిపాటి వెంకటరమణ (53) ఈ నెల రెండో తేదీన మిర్చి కోతకు వెళ్లి తిరిగి వచ్చి ఎండ తీవ్రతతో అస్వస్థత గురైంది. భర్త చనిపోవడంతో ఆమె ఒంటరిగా ఉంటుంది. అయితే చెన్నైలో ఉన్న ఆమె కుమారుడు తల్లి వెంకటరమణకు రెండు రోజులుగా ఫోన్ చేస్తున్న స్పందించకపోవడంతో సమీపంలోని వారికి విషయాన్ని తెలియజేయగా వారు ఇంటి వద్దకు వెళ్లి తలుపులు తీయగా వెంకటరమణ మృతి చెంది ఉంది. ఇదిలా ఉండగా సెత్తెనపల్లి మండలం అబ్బూరుకు చెందిన గంగదారి సుబ్బారావు (65) గేదెలను మేపేందుకు వెళ్లి శనివారం సాయంత్రం వడదెబ్బతో కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వచ్చి గమనించి ఆస్పత్రికి తీసుకెళ్తామనే లోపే మృతి చెందారు.

లిఫ్ట్ ఇరిగేషన్లను మూలన పడేసిన వైసిపి : పవన్

పొన్నూరులో వారాహి విజయభేరి యాత్ర బహిరంగ సభ

ప్రజాశక్తి-పొన్నూరు/తెనాలిరూరల్

సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. స్థానిక పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో వారాహి విజయభేరి యాత్ర బహిరంగ సభలో పవన్ పాల్గొన్నారు. భారీ ర్యాలీ మధ్య సభావేదికకు చేరుకున్న ఆయన మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో 12 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులుంటే ఏ ఒక్కటీ రైతులకు అందుబాటులో లేదని, కాల్వల పూడిక తీసిన దాఖలాల్లేవని అన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా కేంద్రం అందించే తాగునీటి పనులు కూడా ప్రజలకు చేరువకాలేదన్నారు. అమెరికాలో ఉండి తెలుగును మాతృభాషగా చేసుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అని, ఎంతో మందికి ఉపాది కల్పించారన్నారు. నిశ్శబ్ద విప్లవంలో రాజకీయాల్లో

అడుగుపెట్టిన పెమ్మసానిని, అలాగే పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామిగా ఉండి ఏడో దఫా అసెంబ్లీకి పోటీ చేస్తున్న

▶ 2లో

పోస్టల్ బ్యాలెట్‌పై ఆందోళన వద్దు

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టల్ బ్యాలెట్‌పై ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదని, ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాల ప్రకారం అందరూ ఓటు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో అక్కడే పోస్టల్ బ్యాలెట్ వేసే విధంగా వారి డ్యూటీ ఆర్డర్‌లో స్పష్టంగా ఉందని చెప్పారు. ఆదివారం కలెక్టరేట్‌లోని ఎలక్షన్ మీడియా సెల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తుషార్‌దూదితో కలిసి మాట్లాడారు. జిల్లాలో తుది జాబితా ప్రకారం 17,91,543 మంది ఓటర్లు ఉన్నారని, ఆ జాబితాను గుర్తింపు పొందిన పార్టీలకు అందచేశామన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఓటరు స్లిప్పులను కూడా సిబ్బంది ప్రతి ఓటరుకూ అందించటానికి చర్యలు తీసుకున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌పై ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. 5, 6 తేదీల్లో పిఒలు, ఎపిఒలు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఉన్నందున, శిక్షణ ముగిసిన తర్వాత 4 గంటల నుండి అక్కడే ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఓటు వేయొచ్చన్నారు. ఓపిఒలు, ఇతర సిబ్బందికి 7, 8 తేదీల్లో

▶ 2లో

పల్నాడులో పోస్టల్ బ్యాలెట్ 78.28 శాతం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించి మౌలిక వసతులను అప్పటికప్పుడు ఏర్పాటు చేయించారు. సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సత్తెనపల్లి నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించి ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులు హాజరైనందున పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను మరో రెండు పోలింగ్ సెంటర్లు విస్తృతపరిచి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సంబంధిత రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నందున టెంట్లు, కుర్చీలు తాగునీరు వసతి తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని

▶ 2లో

పల్నాడు జిల్లాలో ఆదివారం రాత్రి 9 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 78.28 శాతం పోలయ్యాయి. మొత్తం 10,240 మంది ఆదివారం ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా 8015 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.



టిడిపి, వైసిపి ఘర్షణ - నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - మాచర్ల : స్థానిక 13 వ వార్డులో టిడిపి టిడిపికి చెందిన యువకులకు అదే వార్డుకు చెందిన వైసిపి యువకులకు మధ్య ఆదివారం ఘర్షణ జరిగింది. కర్రలతో,రాళ్లతో దాడి చేసుకోగా టిడిపికి చెందిన ఓర్సు వెంకటరమణ, మంజుల కేశవల కు గాయాలయ్యాయి వైసిపికి చెందిన వారికి కూడా గాయాలయ్యాయి. తాము ప్రచారం నిర్వహిస్తుండగా కావాలనే తమతో గొడవపడ్డారంటూ టిడిపి వాళ్ళు ఆరో పిస్తు న్నారు. తమపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ టిడిపి వాళ్లుధర్నా చేసేందుకు యత్నించగా, గురజాల డిఎస్పీ, మాచర్ల సిఐలు వారితో మాట్లాడారు. విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ మేరకు టిడిపి వాళ్లు ఆందోళన విరమించారు.

ఆటోనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

వర్గాలతో టిడిపి, వైసిపి నాయకులు వేర్వేరుగా ఆత్మీయ భేటిలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఈ ప్రమాదం జరగడం రాజకీయ దుమారానికి దారితీసింది. ప్రమాదం జరిగిన ప్రాంతాలను టిడిపి వైసిపి నాయకులు ఆదివారం సాయంత్రం సందర్శించారు. బాధితులను ఓదార్చారు. టిడిపి లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తూర్పు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి మహమ్మద్ నసీర్‌తో కలిసి ఘటనా స్థలికి వెళ్లి పరిశీలించారు. శుక్రవారం తాము ఆటోనగర్ వాసులు, వ్యాపారులతో సమావేశం అయ్యామని, శనివారం ఎమ్మెల్యే ముస్తాఫా, కిలారి రోశయ్య వచ్చి సమావేశం పెట్టారని వారికి సానుకూలత రాకపోవడంతో ఈ దురాగతానికి పాల్పడ్డారని డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. ఆటోనగర్లో పలువురు టిడిపి ముస్లిమ్ నాయకులకు చెందిన షాపులు దగ్ధమయ్యాయన్నారు. ఈ ప్రమాదంలో 70 కార్లు, పలు దుకాణాలు పూర్తిగా కాలిపోయాయని బాధితులు ఈ సందర్భంగా వివరించారు. ఘటనను ప్రమాదంగా చిత్రీకరించాలని కొందరు ప్రయత్నించినా ఉద్దేశపూర్వకంగా జరిగిన పనే అని బాధితులు ఆరోపించారని తెలిపారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అర కిలోమీటర్ దూరంలో ఉన్న రెండు షాపులు అగ్ని ప్రమాదంలో ఎలా దగ్ధమవుతాయి? అని ప్రశ్నించారు. అవి కూడా టిడిపి నాయకులకు చెందిన షాపులు మాత్రమే ప్రమాదానికి గురవుతాయా? అని నిలదీశారు. జరిగిన ఘటనపై ఐ.జి కి ఫిర్యాదు చేశానన్నారు. అయితే టిడిపి నాయకుల ఆరోపణలను వైసిపి తూర్పు నియోజకవర్గం అభ్యర్థి నూరిఫాతిమా ఖండించారు. తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఘటన స్థలాన్ని ఆమె సందర్శించారు. అగ్ని ప్రమాదంపై విచారణ చేయాలన్నారు.

మారుతున్న సమీకరణలు

(మొదటి పేజీ తరువాయి)

పలువురు ద్వితీయ శ్రేణినాయకులు టిడిపిలో చేరారు. తాడికొండలో ఎమ్మెల్యే శ్రీదేవి, సమన్వయకర్తలుగా పనిచేసిన డొక్కా మాణిక్య వర ప్రసాద్, కత్తెర సురేష్ కూడా టిడిపిలో చేరడం వల్ల వారిఅనుచరులుగా ఉన్న స్థానిక సంస్థల ప్రతినిధులు వైసిపికి గుడ్‌బై చెబుతున్నారు.తాజాగా తాడికొండ జెడ్‌పిటిసి టిడిపిలో చేరారు. ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే రావి వెంకట రమణ వైసిపికి దూరం అయ్యారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్యతో విబేధాల వల్ల వైసిపిలో రావి వెంకట రమణకు ప్రాధాన్యత లేకపోవడంతో ఆయన పార్టీకి దూరం అయ్యారు. ఇటీవల ఆయన టిడిపిలో చేరారు. పొన్నూరు, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో రావి వెంకట రమణకు బలమైన వర్గం ఉంది. రమణ అనుచులు కూడా అనివార్యంగా టిడిపికి పనిచేస్తున్నారు. గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే తాడిశెట్టి వెంకట్రావు, ఆయన సోదరుడు, తాడిశెట్టి మురళీ కూడా వైసిపికి గుడ్‌బై చెప్పి టిడిపిలో చేరారు. వారికి అనుకూలంగా ఉన్న కార్పొరేటర్లు, ఎంఎ టిసిలు ఇటీవల టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. గుంటూరు తూర్పులో మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభానీ, ఆయన కుమార్డు మాజీ డిప్యూటీ మేయర్ గౌస్ వైసిపి నుంచి టిడిపిలో చేరారు. తాడిశెట్టి సోదరుల ప్రభావంతో ప్రత్తిపాడు, మంగళగిరి, గుంటూరు పశ్చిమలో వైసిపికి కొంత నష్టం ఉంటుందని భావిస్తున్నారు. చిలకలూరిపేటలో సమ న్వయకర్తగా ఉన్న మల్లెల రాజేష్ నాయుడు టిక్కెట్ రాక పోవడంతో వైసిపికి రాజీనామా చేశారు. ఆయనతోపాటు పలువురు కౌన్సిలర్లు, జెడ్‌పిటిసిని పార్టీలోకి చేర్పించారు. మొత్తంగా ఈపరిణామాలన్నీ అధికార పార్టీని ఆందోళనకు గురిచేస్తోంది.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఇండియా వేదిక బలపర్చిన చిలకలూరిపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.రాధాకృష్ణ, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అలెగ్జాండర్ సుధాకర్‌ను గెలిపించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు పట్టణంలోని 12వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.రాధాకృష్ణతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు, పన్నుల భారాలు మోపాయని, తాగునీరు అందించడంలోనూ విఫలమయ్యాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్ముతూ మరోవైపు మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల్లో చీలిక తెస్తోందని విమర్శించారు. గతంలో యుపిఎ-1 హయాంలో వామ పక్షాల కృషితో ఉపాధి హామీ, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం తదితర ప్రజోపయోగ చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు.అయితే ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోం దని, నిధులు మంజూరులో తీవ్రంగా కోత పెడుతోందని విమర్శిం చారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్ల ధనాన్ని వెలికి తీసి జనం ఖాతాల్లో వేస్తామని హామీలను బిజెపి విస్మరించి ప్రజలను మోసం చేసిం దని చెప్పారు. విభజన హామీలను అటకెక్కించి రాష్ట్రానికి అన్ని విధాలా అన్యా యం చేసిన బిజెపితో టిడిపి, జనసేన పొత్తు పెట్టుకున్నాయని, వైపిపి పరోక్షంగా అంటకాగుతోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీలను ఓడించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నాయకులు స్వాతి నాయుడు, బాబు, ఎస్.లూథర్, ఎం.విల్సన్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపిని తరిమికొట్టండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి, కార్పొ రేట్ ల కోసం పనిచేస్తున్న బిజెపిని దేశం నుంచి తరిమికొట్టాలని రానున్న సార్వ త్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్య ర్థులను గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థులు జి.అలెగ్జాండర్ సుధాకర్, మహబూబ్ బాషా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నరసరావుపేట మండలంలోని రావిపాడు లో ఇండియావేదిక అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్, మహబూబ్ బాషా మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. సిపిఎం నరసరావుపేట పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామంటూ మేని ఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి-గుంటూరు

వైద్య విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 97.6 శాతం హాజరు నమోదైంది. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నిబంధనల ప్రకారం వస్త్రధారణ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు తీసుకెళ్లకుండా అభ్యర్థులను తనిఖీ చేశారు.జిల్లా వ్యాప్తంగా 8 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకూ పరీక్ష జరిగింది. స్థానిక జెకెసి కాలేజి, డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్, ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి, మోతడకలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజి, లిటిల్ ఫ్లవర్స్ స్కూల్, బిహెచ్ డిగ్రీ కాలేజి, వెంకటేశ్వర బాలకుటీర్, పొన్నూరులోని నాట్కో స్కూల్లోని పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 4029 మందికిగాను 3933 మంది పరీక్షకు హాజరయ్యారు. అయితే వేసవి తీవ్రత వల్ల అభ్యర్థులతోపాటు, వారి వెంట వచ్చిన తల్లిదండ్రులు అసౌకర్యానికి గురయ్యారు.

కెఎల్‌పి పరీక్షా కేంద్రం వద్ద వేచి ఉన్న తల్లిదండ్రులు

నేడు మాచర్లకు సిఎం జగన్

ప్రజాశక్తి-మాచర్ల

వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సోమవారం మాచర్లకు రానున్నారు. ఎన్నికల సభలో సిఎం పాల్గొననున్న దృష్ట్యా భద్రతా ఏర్పాట్లను పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవన్ ఆదివారం పరి శీలించారు. సోమవారం మధ్యాహ్నం 1 గంట సమ యంలో ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని వాహనంపై నుండే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని అధికారులు అంటున్నారు. పట్టణంలోని శ్రీనివాస మహల్ ఎదురుగా వాహనంపై నుంచి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తెలిసింది. హెలీప్యాడ్ మార్కెట్‌యార్డు సమీపంలో ఉంటుందని అక్కడ నుంచి బస్సులో ర్యాలీగా వచ్చి సెంటర్లో ఎన్నికల ప్రసంగం చేస్తారని నాయకులు తెలిపారు.

పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పి బిందుమాధవన్

తనిఖీల్లో మద్యం, నగదు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఎన్నికల ప్రకర్తన నియమావళి ఉల్లంఘనకు సం బంధించి తనిఖీలు చేపట్టాయి. గుంటూరు పశ్చిమ నియో జకవర్గం పరిధిలో రూ.6,650 విలువ గల 7 లీటర్ల మద్యం, రూ.10 లక్షల విలువైన ఇన్నోవా కారు, మంగళగిరి నియో జకవర్గంలో, రూ.28,524 విలువైన 571 పార్టీ పాంప్లెట్స్, టీషర్ట్స్, రూ.4660 విలువ గల 7.55 లీటర్ల మద్యం, తాడి కొండ నియోజకవర్గంలో రూ.1,47,360 విలువ గల 198.7 లీటర్ల మద్యం సీజ్ చేశారు. జిల్లాలో ఎన్నికల నేప థ్యంలో ఇప్పటి వరకూ రూ.3 కోట్ల 11 లక్షల 70 వేల 891 విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేశారు.

పోస్టల్ బ్యాలెట్‌పై ఆందోళన వద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం 8 గంటల నుండే బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందన్నారు.గుంటూరు జిల్లాలో ఓటు కలిగి, ఇక్కడే ఓటు వినియోగించుకునే వారితోపాటు, ఇక్కడ ఓటు ఉండి, వేరే జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న వారు, ఇతర జిల్లాల్లో ఓటు కలిగి, ఇక్కడ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు కూడా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఫారం-12 ప్రకారం వారు ఏఏ జిల్లాలకు చెందిన వారో గుర్తించి, అక్కడి అధికారులతో సమన్వయం చేసుకొని, వారి ఓటున్న నియోజకవర్గ బ్యాలెట్‌ను కూడా తెప్పించామన్నారు. ఆ విధంగా ఇతర జిల్లాల నుండి 5092 బ్యాలెట్లు తెప్పించామన్నారు.అలాగే మన జిల్లాకు చెందిన బ్యాలెట్ పేపర్లు 5868 ఇతర జిల్లాలకు పంపినట్లు చెప్పారు. ఇంకా ఫారం-12 సమర్పించిన వారికి కూడా మరో అవకాశం కల్పిస్తూ ఈనెల 7, 8 తేదీల్లో ఫారం అందించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వివరించారు. అలాగే 85 ఏళ్ల దాటిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు హోం ఓటింగ్‌కు సంబంధించి 17,357 మంది ఉంటే 2348 మంది ఎంచుకున్నారని, వారిలో మే 3, 4 తేదీల్లో 1922 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో 372 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించామని, వాటిలో వెబ్‌క్యాస్టింగ్‌తోపాటు, మైక్రో అబ్జర్వర్‌ను కూడా నియమించటం జరుగుతుందన్నారు.ఎస్పీ తుషార్ దూది పోలీసు శాఖ చేపట్టిన ఎన్నికల సన్నద్ధతను వివరించారు.

మూత్రపిండ వ్యాధులపై ఆరోగ్య సభ

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో ఆదివారం మూత్ర పిండ వ్యాధులు, చికిత్సపై ఆరోగ్య సభ నిర్వహించారు. మధు మేహ వ్యాధిగ్రస్తులు, రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తగా ఉం డాలని ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సునీల్‌కుమార్ సూచించారు.

లిఫ్ట్ ఇరిగేషన్లను మూలన పడేసిన వైసిపి : పవన్

(మొదటి పేజీ తరువాయి)

ధూళిపాళ్ల నరేంద్రలను గెలిపించాలని కోరారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పాలనలో రాష్ట్రానికి రాజధాని లేదన్నారు. పరిశ్రమలు, ఉద్యోగాలు జాడలేదని, పోలవరం అటకెక్కిందని, తాగునీరు లేదని, సామాన్యుడి భవిష్యత్‌కు భరోసా లేదన్నారు. కులాలను అడ్డుపెట్టుకుని నీచమైన రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. గుణం లేని పాలకులు కులం గొడుడు పడతారని మానవత్వం లేనివారు మతాల మధ్య చిచ్చుపెడతారన్నారు. అభివృద్ధి కావాలో, అహంకార పాలన కావాలో ప్రజలు నిర్ణయించే సమయం ఆస్నమ్మైందన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచకాన్ని, దోపిడీని నిలువరించేందుకు వచ్చిన మహాశక్తి పవన్ అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ వైసిపి అరాచకపర్వానికి పరాకాష్టగా చెప్పారు. వైసిపి అరాచకాలను సమాధి చేసేందుకు ప్రజలు సిద్ధం కావాలని, ఏడో సారి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న తనను, ఎంపీగా పోటీచేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్‌ను ఆశీర్వదించాలని కోరారు. జనసేన నాయకులు, క్రికెటర్ అంబటి రాయుడు మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో అభివృద్ధిని దిగజార్చి, యువతకు ఉపాధి లేకుండా చేసిన వైసిపి ప్రభుత్వాని క్లీన్ బౌల్డ్ చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే కూటమిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వి.మార్కండేయబాబు, జిల్లా అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, బిజేపి నాయకులు వనమా నరేంద్ర, వి.సుధాకర్, కూటమి పార్టీల నాయకులు అభిమానులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పవన్ కల్యాణ్‌కు టిడిపి, జనసేన శ్రేణులు ఘన స్వాగతం పలకడంతోపాటు గజమాలలు వేశారు.

పల్నాడులో పోస్టల్ బ్యాలెట్ 78.28 శాతం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. అనంతరం వినుకొండ లయోలా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న నేపథ్యంలో అవసరమైన చోట అదనపు పోలింగ్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈనెల 7, 8 తేదీలలో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఓటు హక్కు కలిగిన వారు ఫామ్-12 ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం పొందాలన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and Address of Candidate : **NADENDLA MANOHAR S/o. BHASKARA RAO, DNO:22-16-1/8, DAVULURI VARI STREET, KOTHAPETA, TENALI.**
Name of Political Party : **JANASENA**
Name of Election : **Election to the Legislative Assembly**
Name of Constituency : **91 - TENALI ASSEMBLY CONSTITUENCY**

I, **NADENDLA MANOHAR**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	XI ADDITIONAL DISTRICT JUDGE, TENALI	CRL.APPEAL 318/2018, 10.09.2018	NOTICE TO THE OTHER RESPONDENTS	Under sections 324, 225, 341, 120-B, 166, 167, 217, 218, R/W, 34 of IPC

(B) Details about case of Conviction for Criminal Offences

Sl. No.	Name of the Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed.
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

In the case of election to council of states or election to legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- NADENDLA MANOHAR

కార్ల్‌మార్క్స్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కారల్ మార్క్స్ 206వ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక పండరీపురంలోని సిపిఎం కార్యాలయంలో నివాళులర్పించారు. పల్నాడు జిల్లా కార్య దర్శి గుంటూరు విజయ కుమార్ అధ్వ ర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టజీవుల సమస్యలకు కారణాలను వెతికి మొత్తం సమాజ పరిణామం, వర్గ దోపిడీ ప్రధానమైన కారణమని, కార్మికు వర్గానికి అధికారం రావాలని చెప్పే సూత్రాన్ని కనిపెట్టిన మహానేత మార్క్స్ అని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ సిపిఎం కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఎం. విల్సన్, సాతులూరి లూథర్,పి.భారతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా స్థానిక సిపిఐ ఆఫీస్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా నాయకులు ఉప్పలపాడు రంగయ్య, దాసరి వరహాలు, వైదన వెంకట్ మాట్లాడారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేదేమీ లేదు జయించడానికి ప్రపంచం ఉంది అని చెప్పి శ్రామిక

వర్గానికి ఒక బ్రహ్మాస్త్రాన్ని అందించినటువంటి ప్రపంచ మేధావి మార్క్స్ అని అన్నారు. 1917 సంవత్సరంలో ఈ సిద్ధాంత ఆధారంగానే సోవియట్ యూనియన్ లో ప్రపంచంలోనే ఒక నూతనమైన సమాజాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

96 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి -పొన్నూరు

మద్యం అక్ర మంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పొన్నూరు సెబ్ సిఐ సుకన్య హెచ్చరించారు.ఆదివారం మండల పరిధిలోని దండ మూడులో అ క్ర మం గా మద్యం కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు విలేక ర్ల కు తెలిపారు. అతని వద్ద నుంచి 96 మద్యం క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

Format C1

(For candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dt. 25-09-2018 of the Hon'ble Supreme court in WP (Civil) No. 536/2011 (Public interest foundation and others Vs Union of India and another)

Name and address of candidate: **DHULIPALLA NARENDRA KUMAR**,
Door No.4-83, Chintalapudi village, Ponnur Mandalam, Guntur district, Andhra Pradesh
Name of Political party: **TELUGUDESAM**
Name of Election: **AP General Elections 2024**
Name of Constituency: **88-PONNUR A/C**

I, Dhulipalla Narendra Kumar, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

Sl. No.	Name of the court	Case No. and Dt.	Status of Case (s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1	V Addl. JCJ Court, Guntur	407/2023 of Arundelpet PS	Sec. 188, 341, 143, 147 r/w 149 IPC	188: Disobedience to order duly promulgated by public servant 341: wrongful restraint 143: unlawful assembly 147: Rioting.
2	Addl. JCJ Court, Ponnur	224/2023 of Ponnur Town PS	Sec. 143, 146, 147, 188, 341, 427, 452, 353 r/w 149 IPC and Sec. 3 of PDPP Act and Sec. 32 of Police Act	143: unlawful assembly 146: Rioting. 147: punishment for Rioting 188: Disobedience to order duly promulgated by public servant 341: wrongful restraint 427: Mischief causing damage 452: House-trespass after preparation for hurt, assault or wrongful restraint 353: Assault or criminal force to deter public servant from discharge of his duty.
3	CC No. 507/2023 of Addl. JCJ Court, Ponnur	167/2023 of Ponnur Rural PS	Sec. 143, 341, 188 r/w 149 IPC and 32 PA Act, 1861	143: unlawful assembly 341: wrongful restraint 188: Disobedience to order duly promulgated by public servant
4	Addl. JCJ Court, Ponnur	79/2023 of Ponnur Town PS	Sec. 448, 186 r/w 34 IPC	448: criminal trespass 186: Obstructing public servant in discharge of public functions
5	VI Addl. JCJ Court, Guntur	6/2023 of Chebrolu PS	151 Cr.P.C.	151 Cr.P.C : Preventive arrest
6	VI Addl. JCJ Court, Guntur	341/2022 of PedaKakani PS	Sec. 341, 188, 143 r/w 149 IPC	341: wrongful restraint 188: Disobedience to order duly promulgated by public servant 143: unlawful assembly
7	VI Addl. JCJ Court, Guntur	286/2022 of Chebrolu PS	Sec. 143, 147, 148, 427, 324, 384, 506, 109, 307 r/w 149 IPC	143: unlawful assembly 147: Rioting. 148: Rioting, armed with deadly weapon 427: Mischief causing damage to the amount of fifty rupees. 324: Voluntarily causing hurt by dangerous weapons or means 384: Extortion. 506: criminal intimidation 109: Abetment 307: Attempt to murder
8	VI Addl. JCJ Court, Guntur	238/2022 of Pedakakani PS	Sec. 143, 341, 352, 353, 504, 506 r/w 149 IPC	143: unlawful assembly 341: Wrongful confinement 352: assault or criminal force otherwise than on grave provocation 353: Assault or criminal force to deter public servant from discharge of his duty 504: Intentional insult with intent to provoke breach of the peace 506: criminal intimidation.
9	VI Addl. JCJ Court, Guntur	18/2022 of Chebrolu PS	Sec. 143, 341, 290 IPC	143: unlawful assembly 341: wrongful restraint 290: public nuisance in cases not otherwise provided for
10	Addl. JCJ court, Mangalagiri	924/2021 of Tadepalli PS	Sec. 143, 341, 188, 269, 270 r/w 149 IPC	143: unlawful assembly 341: Wrongful restraint 188: Disobedience to order duly promulgated by public servant 269: Negligent act likely to spread infection of disease dangerous to life 270: Malignant act likely to spread infection of disease dangerous to life.
11	IV Addl. JCJ Court, Guntur	451/2021 of Kothapet PS	Sec. 143, 341, 353, 188, 269, 283 r/w 149 and 109 IPC	143: unlawful assembly 341: wrongful restraint 353: Assault or criminal force to deter public servant from discharge of his duty 188: Disobedience to order duly promulgated by public servant 269: Negligent act likely to spread infection of disease dangerous to life 283: Danger or obstruction in public way or line of navigation
12	VI Addl. JCJ Court, Guntur	448/2021 of Old Guntur PS	Sec. 341, 353, 147 r/w 149 IPC, 120(b) IPC	341: wrongful restraint 353: Assault or criminal force to deter public servant from discharge of his duty 147: Rioting 120(b): criminal conspiracy
13	IV Addl. Metropolitan Magistrate's Court, Vijayawada	410/2021 of Patamata PS	Sec.188, 267, 269 r/w 34 IPC & Sec. 3 of EDA Act	188: Disobedience to order duly promulgated by public servant 267: Making or selling false weight or measure 269: Negligent act likely to spread infection of disease dangerous to life
14	Addl. JCJ Court, Ponnur	311/2021 of Ponnur Town PS	Sec. 143, 269, 270, 341 r/w 149 IPC	143: unlawful assembly 269: Negligent act likely to spread infection of disease dangerous to life 270: Malignant act likely to spread infection of disease dangerous to life. 341:Wrongful restraint
15	Addl. JCJ Court, Ponnur	303/2021 of Ponnur Town PS	Sec. 188,269 IPC, Sec.3 of Epidemic Diseases Act 1897 and Sec.51 (b) of Disaster Management Act, 2005	188: Disobedience to order duly promulgated by public servant 269: Negligent act likely to spread infection of disease dangerous to life
16	V Addl. Metropolitan Session Judge court, Vijayawada	Crime No. 002/RCO-GNT/ACB/ 2021 [HO Rc. No. 032/RCO-VGT/2021]	Sec. 13(1) (c) (d) of Prevention of corruption (Amendment) Act, 1988 and Sec. 408, 409, 418, 420, 465, 471, 120-B r/w 34 IPC	13(1) (c) (d) : 408: Criminal breach of trust by clerk or servant 409: Criminal breach of trust by public, servant. 418: Cheating with knowledge that wrongful loss may ensue to person whose interest offender is bound to protect 420: Cheating and dishonestly inducing delivery of property 465: Forgery 471: Using as genuine a forged document or electronic record

B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court and date (s) of order (s)	Description of offence (s) and punishment imposed	Maximum punishment imposed
Nil	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు జిల్లా
పల్నాడు జిల్లా

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం : భాష్యం ప్రవీణ్

ప్రజాశక్తి - బెల్లంకొండ

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా టిడిపి పనిచేస్తుందని ఎన్‌డిఎ కూటమి తరుపున పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రమైన బెల్లంకొండలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి టిడిపి పాటుపడుతుందని, బీసీలకు రాజ్యాంగ పదవుల్లో వాటా ఇచ్చిన ఘనత టిడిపిదని అన్నారు. మహిళలకు ఆర్థికాభ్యుదిలో వాటా కల్పించింది ఎన్‌టిఆర్ అయితే పేద విద్యార్థులకు విదేశీ విద్యను ప్రభుత్వం ద్వారా అందించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. జగన్ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడం, అమ్మడం చేశారని, ఇప్పుడు ప్రజల ఆస్తులపై కన్నుపడిందని, అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూములన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వస్తే పిల్లల చదువుల భారత్వ తీసుకుంటుందని, తల్లికి వందనం పథకం ద్వారా రూ.15 వేలు ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఇస్తామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ కల్పిస్తామన్నారు. రైతులకు ఏడాదికి రూ.20 వేల సాయం చేస్తామని, 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, ఇంటింటికి ఉచితంగా రక్షిత తాగునీటి కల్పిస్తామని వివరించారు. అమరావతి రాజధానిగా ఉండాలన్నా పోలవరం పూర్తవాలన్నా, రాష్ట్రం అభివృద్ధి సాధించాలన్నా టిడిపితోనే సాధ్యమని చెప్పారు. తనను ఎమ్మెల్యేగా, లావు శ్రీకృష్ణదేవరాయలను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఇదిలా ఉండగా స్థానికులు తాగునీరు, డ్రెయినేజీ సమస్యలను ప్రవీణ్ దృష్టికి తేగా అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మిర్రి యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి, మైనార్టీ సెల్ ప్రధాన మస్తాన్ షరీఫ్, టిడిపి మండల అధ్యక్షులు ఎన్.లక్ష్మీనారాయణ, నాయకులు ఒ.ఆనంద్, జి.గంగారావు, సీతారామిరెడ్డి, జి.నరసింహారావు, సిహెచ్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదలకు పథకాలను ఓర్వలేక విమర్శలు : నూరిఫాతిమా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని వైసిపి గుంటూరు తూర్పునియోజకవర్గం అభ్యర్థి నూరిఫాతిమా అన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆమె ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు అందుతున్న పథకాలను చూసి ఓర్వలేక టిడిపి, జనసేనాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. టిడిపి హయంలో పేదలకు ఈ స్థాయిలో ఎప్పుడయినా మేలు జరిగిందా అని ప్రశ్నించారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఒకటో తేదీన పింఛన్లు అందించిన ఘనత జగన్‌కు దక్కిందన్నారు. పేదలకు అండగా నిలిచేది వైసిపి ప్రభుత్వమేనని ప్రజలంగా గుర్తించారని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం పలువురు టిడిపి, జనసేననుంచి వైసిపిలో చేరారు. సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలను చూసి ప్రజలు ఆకర్షితులై వైసిపిలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని నూరిఫాతిమా అన్నారు. యువత నుంచి అవ్వ తాతల వరకు సిఎం జగన్మోహన్‌రెడ్డిపై అభిమానం వారి హృదయాల్లో ఉంటుందని, అందుకు నేడు వేలాదిమంది టిడిపి నుంచి వైసిపిలోకి వస్తున్నారని చెప్పారు. 14వ డివిజన్ సంగడిగుంటకి చెందిన టిడిపి నాయకులు ఇద్రిస్, అప్రోఫ్ ఆధ్వర్యంలో హిద్దు, ముస్తఫా, అక్తర్, హసన, జుబేర్, తౌఫిక్, ఇతర యువనాయకులు నూరిఫాతిమా సమక్షంలో వైసిపిలో చేరారు. పార్టీలో చేరిన వారంతా రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. నాయకులు గులాం రసూల్, జియా ఉర్ రెహమాన్, బషీర్ పాల్గొన్నారు.

నువ్వా - నేనా అన్నట్లు కన్నా - అంబటి పోటీ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గంలో టిడిపి, వైసిపి మధ్య పోటీ నువ్వా నున్నా అన్నట్లుగా జరుగుతోంది. వైసిపి అభ్యర్థి అంబటి రాంబాబు, ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది. ఇద్దరూ ఒకే సామాజిక తరగతికి చెందిన వారు కావడంతో ఓట్ల చీలిక ప్రభావం అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించనున్నాయి. ఇండియా బ్లాక్ తరుపున కాంగ్రెస్ పార్టీ నుంచి చుక్కా చంద్రపాల్ పోటీ చేస్తున్నారు. మొత్తం 15 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. గత ఎన్నికలో 20 వేల ఓట్ల అధిక్యతతో గెలుపొందిన రాంబాబు ఈసారి లక్ష్మీనారాయణ నుంచి గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. జనసేన నుంచి పోటీచేసినారని భావించి చివరికి ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని భావించిన బొర్రా అప్పారావు పోటీ నుండి వైదొలిగి టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణకు మద్దతు ప్రకటించారు. టిడిపి టిక్కెట్ ఆశించి అసమ్మతి నాయకుడిగా ముద్ర పడిన డాక్టర్ కోడెల శివరాం ప్రస్తుతం టిడిపి విజయానికి కృషి చేస్తున్నారు.

సత్తెనపల్లి నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి 2014 వరకు జరిగిన 13 సార్లు సార్వత్రిక ఎన్నికలు జరగగా ఐదుసార్లు కాంగ్రెస్ పార్టీ, మూడుసార్లు టిడిపి, రెండుసార్లు సిపిఎం, ఒకసారి సిపిఐ, ఒకసారి వైసిపి, రెండుసార్లు ఇండిపెండెంట్లు గెలుపొందారు. 1955లో సత్తెనపల్లి నియోజకవర్గం ఏర్పడింది. 1955లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి వావిలాల గోపాలకృష్ణయ్య కాంగ్రెస్‌పార్టీకి చెందిన బండారు వందనంపై 875 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1962లో కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి వావిలాల గోపాలకృష్ణయ్య తిరిగి రెండవసారి పోటీచేసి కాంగ్రెస్‌పార్టీకి చెందిన మేదూరి నాగేశ్వరరావుపై 4,685 ఓట్ల మెజార్టీతో తిరిగి గెలుపొందారు. 1967లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మూడోసారి బరిలోకి దిగిన వావిలాల గోపాలకృష్ణయ్య కాంగ్రెస్‌పార్టీకి చెందిన మానిఫోనియాపై 2443 ఓట్ల మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. నాల్గవసారి 1972లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గాదె వీరాంజనేయ శర్మ చేతిలో 809 ఓట్లతో ఓటమిపాలయ్యారు. 1978లో జరిగిన ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి పుతుంభాక వెంకటపతి కాంగ్రెస్‌పార్టీకి చెందిన రావిల వెంకట్రావు చేతిలో 9,369 ఓట్లతో ఓడిపోయారు. 1983లో టిడిపి స్థాపించిన తర్వాత ఆ పార్టీ తరుపున నన్నపనేని రాజకుమారి, కాంగ్రెస్‌పార్టీకి చెందిన చేబ్రోలు హనుమయ్య మధ్య జరిగిన పోటీలో 19,668 ఓట్లతో రాజకుమారి గెలుపొందారు. 1985లో జరిగిన ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి పుతుంభాక వెంకటపతి కాంగ్రెస్‌పార్టీకి చెందిన జెవి పద్మలతపై 9,351 ఓట్లతో గెలుపొందారు. 1989లో తిరిగి సిపిఎం అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన పుతుంభాక వెంకటపతి కాంగ్రెస్ పార్టీకి చెందిన దొడ్డా బాలకోటిరెడ్డి చేతిలో 13,928 ఓట్లతో ఓటమిపాలయ్యారు. 1994లో పుతుంభాక వెంకటపతి భార్య పుతుంభాక భారతి కాంగ్రెస్‌పార్టీకి చెందిన రాయపాటి శ్రీనివాసరావుపై 2,337 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి వైవి ఆంజనేయులు కాంగ్రెస్‌పార్టీకి చెందిన చేబ్రోలు హనుమయ్యపై 10,693ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2004లో యర్రం వెంకటేశ్వరరెడ్డి సమీప తెలుగుదేశంపార్టీ అభ్యర్థి కళ్లం అంజిరెడ్డిపై 24,410 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. 2009కు ముందు సత్తెనపల్లి నియోజకవర్గంలో సత్తెనపల్లి, మేడికొండూరు, పిరంగిపురం, ముప్పాళ్ల మండలాలు ఉండేవి. 2009లో నియోజకవర్గాల పునర్‌విభజన నేపథ్యంలో సత్తెనపల్లి నియోజకవర్గంలో అప్పటివరకు ఉన్న మేడికొండూరు, పిరంగిపురం మండలాలను తాడికొండ నియోజకవర్గంలో కలిపారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఉన్న రాజుపాలెం మండలాన్ని, నకరికల్లు మండలాన్ని సత్తెనపల్లి నియోజకవర్గంలో కలిపారు. 2009లో సత్తెనపల్లి, ముప్పాళ్ల, నకరికల్లు, రాజుపాలెం మండలాలతో నియోజకవర్గం ఏర్పడింది. 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెండవసారి యర్రం వెంకటేశ్వరరెడ్డి బరిలో నిలిచారు. టిడిపి అభ్యర్థి నిమ్మకాయల రాజనారాయణ, ప్రజారాజ్యంపార్టీ అభ్యర్థి భైరా దిలీప్ చక్రవర్తి మధ్య ముక్కోణపు పోటీ జరిగింది. ఈఎన్నికలలో యర్రం వెంకటేశ్వరరెడ్డి 7,145 ఓట్ల మెజార్టీతో తిరిగి రెండవసారి గెలుపొందారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, వైసిపి అభ్యర్థి అంబటి రాంబాబు తలపడగా 924 ఓట్ల మెజార్టీతో కోడెల శివప్రసాదరావు గెలుపొందారు. మరలా 2019 ఎన్నికల్లోనూ వీరిద్దరే తలపడగా అంబటి రాంబాబుకు 20,876 ఓట్ల ఆధిక్యత లభించింది. ప్రస్తుతం రాంబాబు మూడోసారి ఇదే స్థానం నుండి పోటీ చేస్తున్నారు.

అవినీతి పరులకు అండగా నిలిచారు : చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజలు అప్పగించిన అధికారాన్ని ఇష్టారాజ్యంగా వినియోగించిన సిఎం జగన్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెబుతారని ఎన్‌డిఎ కూటమి తరుపున గుంటూరు లోక్‌సభ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని ఏ-వన్ కన్వెన్షన్ హాల్లో వినీ నాయకుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి నుంచి పోటీ చేస్తున్న విడుదల రజినికి వైద్య వృత్తిపై అవగాహన లేకపోయినా వైద్య శాఖ మంత్రిగా పెరిగానని, కష్టపడి చదువుకొని ఈ స్థాయికి వచ్చి, మీ ఎదురుగా ఇలా నిలబడగలిగానని అన్నారు. టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల ఇంత వరకు లబ్ధిదారులకు అప్పగించలేదన్నారు. టిడిపి గుంటూరుపశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ఈ జగన్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టిందన్నారు. బీసీలకు కల్లబొల్లి కబుర్లు చెప్పి మోసం చేశారని అన్నారు. వడ్డెర కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి, పందల కోట్లను కేటాయించిన టిడిపి ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని, వైసిపి హయాంలో నయా పైసా నిధులు ఇవ్వకుండా మొండి చూపిన వైనాన్ని బీసీలు గ్రహించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఈశ్వరరావు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.ఆంజనేయులు, వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వి.వెంకట్, పశ్చిమ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చంద్రగిరి బాబు, టిడిపి జిల్లా కన్వీనర్ జాన్‌సైదా పాల్గొన్నారు.

ఎవరెన్ని కుట్రలు పన్నినా జగన్ వైపే జనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఎవరెన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో ప్రజలంతా అధికశాతం జగన్ వైపే ఉన్నారని వైసిపి గుంటూరు పశ్చిమ అభ్యర్థి విడదల రజిని అన్నారు. గుంటూరు 49వ డివిజన్‌లో ఆదివారం ఆమె ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. 49వ డివిజన్ పరిధిలోని పొట్టి శ్రీరాములు నగర్, భారత్‌పేట, పోస్టల్ కాలనీ, వేంగంజి నగర్, కొండయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. టిడిపి ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా లేక బిజెపి, జనసేనతో ప్రత్యక్షంగా, కాంగ్రెస్‌తో పరోక్షంగా పొత్తు పెట్టుకుందన్నారు. బిజెపితోపొత్తు పెట్టుకున్నా గెలుస్తామన్న నమ్మకం లేక కాంగ్రెస్ పార్టీ నాయకులను వైసిపిపైకి ఎగదోస్తున్నారని విమర్శించారు. మొన్నటి దాకా వాలంటీర్లపై విషం చిమ్మారని, ఇవ్వుడే ఆ వాలంటీర్లను కొనసాగిస్తామని, వాళ్లకు ఇంకా ఎక్కువ జీతం ఇస్తామని మాయమాటలు చెబుతున్నారని అన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు ఇస్తుంటే జనాల్ని సోమరిపోతుల్ని చేస్తాడా అని విమర్శించారని, ఇప్పుడు చంద్రబాబు తాము అంతకంటే ఎక్కువ ఇస్తామని అమలు చేయని పెద్ద మేనిఫెస్టోను తెరపైకి తీసుకువచ్చారని తెలిపారు. టిడిపి మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు అలవి కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, దొంగ హామీలకు మరోసారి చెంపదెబ్బ తప్పదని శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇచ్చి, ఆ తర్వాత వాటిని అమలు చేయకుండా మోసం చేయడం బాబుకు వెన్నతోపెట్టిన విద్యని విమర్శించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బి.ఉషారాణి, నాయకులు బి.కిషోర్ కుమార్, టి.రవి, కె.శివకుమార్, జి.వేణుగోపాల్, వి.నాగప్రసాద్, ఒ.అరవింద్, ఎ.శంకర్, జాన్సన్, కె.దుర్గాదేవి, ఎల్.రాణి, డి.ప్రసన్నకుమార్, ఎం.ప్రసన్నకుమార్, జె.సతీష్‌కుమార్, బి.రవికుమార్, పి.శ్యామ్‌రాజ్, ఎం.రమేష్ పాల్గొన్నారు.

నా అల్లుడే దుర్మార్గుడు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్ : కుటుంబంలో జరిగే విషయాలకు రాజకీయ రంగు పూలమటం దుర్మార్గమని వైసిపి సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. ఆయన అల్లుడు ఆయనపై ఆరోపణలు చేసిన నేపథ్యంలో స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తన గెలుపు ఖాయమని భావించిన ప్రత్యర్థులు తన కుటుంబంలో నెలకొన్న వివాదాన్ని తెరపైకి తెచ్చారని, ఇందులో పవన్‌కల్యాణ్, చంద్రబాబు హస్తముందని ఆరోపించారు. తన అల్లుడు డాక్టర్ గౌతమ్ తనపై చేసిన ఆరోపణలపై పొన్నూరులో పవన్ కల్యాణ్ రాజకీయ రంగు పులిమినందుకు స్పందిస్తున్నానని అన్నారు. చౌకబారు ఎత్తుగడలు తన వద్ద చెల్లవని, సత్తాపుంటే రాజకీయంగా ఎదుర్కోవాలని అన్నారు. నాలుగేళ్లుగా తన కుమార్తె, అల్లుడు విడాకులు వివాదం కోర్టులో విచారణలో ఉందని, తాను తన కుమార్తెకు అండగా నిలబడ్డానని చెప్పారు. తన కుమార్తె తోపాటు ఆమె కూతుర్ని వదిలేసి వెళ్లిన గౌతమ్ దుర్మార్గుడని విమర్శించా రు. పవన్, చంద్రబాబు వద్దకు వెళతానని గౌతమ్ గతంలోనూ తన కుమార్తెను బెదిరించాడని అన్నారు.

పేదల కోసం పోరాడింది కమ్యూనిస్టులే..

సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే వారినే చట్టసభలకు పంపాలి - మంగళగిరి అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ స్థానం సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమాన్‌ను గెలిపించాలని ఆత్మకూరులో రోడ్‌షో - పలు ప్రాంతాల్లో శ్రేణుల ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఇండియా బ్లాక్ బలపరిచిన సిపిఎం మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి జొన్న శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని ఆత్మకూరులో ఆదివారం రోడ్‌షో నిర్వహించారు. డప్పుల మోత, కార్యకర్తల నినాదాల నడుమ సాగిన ప్రదర్శనకు వామపక్ష అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు, మాజీ వైస్ ఎంపిపి మొసలి పకీరయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడారు. మంగళగిరి ప్రాంతంలో ఓట్లు అడిగే నైతిక హక్కు ఒక కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని, ఈ ప్రాంతంలో పేదల కోసం అనేక పోరాటాలు చేశామని, వాటిని పరిష్కరించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలకు ఉందని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా ప్రజా సమస్యలను అసెంబ్లీలో, పార్లమెంట్‌లో ప్రజావాణి వినిపించే అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేన కూటమికి, పరోక్షంగా బిజెపికి మద్దతిస్తున్న వైసిపి పార్టీకి ఓటు వేస్తే అది బిజెపికి వేసినట్లే అవుతుందని అన్నారు. డబ్బు సంచులతో వచ్చి ఓట్లు కొని గెలవాలనుకునే పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఎపీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ధరలు ఆకాశాన్నుంటి సామాన్యులు బతకలేని పరిస్థితులు వచ్చాయని అన్నారు. అన్నదమ్ములా కలిసి ఉండే ప్రజల మధ్య కేంద్రంలోని బిజెపి మతచిచ్చు పెడుతోందని, మణిపూర్‌లో జాతులు మధ్య అల్లర్లు సృష్టించిందని మండిపడ్డారు. రాజ్యాంగానికి తూట్లు పొడుతున్నారని చెప్పారు. రాష్ట్రానికి, రాజధాని నిర్మాణానికి నిధులిస్తామని చెప్పిన ప్రధాని మోడీ మట్టి, నీళ్ల ముఖాన కొట్టి వెళ్లారని, చివరికి రాజధాని లేకుండా చేశారని దుయ్యబట్టారు. మరోవైపు జగన్‌మోహన్‌రెడ్డి మూడురాజధానుల పల్లవి అందుకున్నారని, ఎంపీ అభ్యర్థి జొన్న శివశంకరరావును, ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, నాయకులు ఎం.చలపతిరావు, వి.విజయలక్ష్మి, ఎస్.వెంకటేశ్వర్లు, కె.ఏడుకొండలు, టి.హేమసుంద రరావు, ఎం.కిరణ్, సమీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఉండవల్లి అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జి.రవి, వి.వెంకటేశ్వరరావు, ఎస్.ఇమ్మానుయేలురాజు, శేషయ్య, డి.కోటేశ్వరరావు, సూరిబాబు, ఒ.రమేష్, రాము, కుమార్, ఎం.రమేష్, తిరుపాలొడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడికొండ

నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో జంగాల అజయ్‌కుమార్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. మోదీ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో ఒక్క రూపాయి నల్లధనాన్ని వెనక్కు తీసుకురాలేదని, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాల హామీని విస్మరించారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వరం చేశారని విమర్శించారు. అవినీతిపరులను అందలం ఎక్కిస్తున్నారని మండిపడ్డారు. మతోన్మాద బిజెపితో టిడిపి, జనసేన, వైసిపి కుమ్మక్కయ్యాయని దుయ్యబట్టారు. వివిధ సామాజిక తరగతులు, మతాల వారిపై దాడులు నిత్యకృత్యమయ్యాయని, ఈ విధ్వేష రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో సిపిఐ, సిపిఎం నాయకులు కెవివి ప్రసాద్, కె.శేషకుమార్, జె.చైతన్య, సిహెచ్.భాస్కరరావు, కె.పూర్ణచంద్రరావు, బి.భద్రయ్య జోజి, ప్రసాద్, సత్యనారాయణ, ఎం.హనుమంతరావు, ఎ.అరుణ్ కుమార్, రామకృష్ణ, విజయ్, శివశంకరరావు, సత్యానందం, దేవునిదయ, చెన్నకేశవులు పాల్గొన్నారు.

'అన్నదాత'తో ప్రతి రైతుకు రూ.లక్ష : జీవీ

ప్రజాశక్తి- వినుకొండ

తమ ప్రభుత్వం అందించబోయే సూపర్ సిక్స్ హామీల్లోని అన్నదాత పథకం ద్వారా ప్రతిరైతుకు అయిదేళ్లలో రూ. లక్ష ఆర్థిక సాయం అందుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి వినుకొండ అభ్యర్థి జీవీ ఆంజ నేయులు అన్నారు. అన్నదాత పథకం కింద ప్రతి సంవత్సరం ఎకరం పొలం ఉన్నా పదెకరాలున్నా రూ.20 వేల ఆర్థికసాయం చేస్తా రన్నారు. ఆదివారం బొల్లా పల్లి మండలం కండ్రికలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కూటమికి మద్దతివ్వాలని స్థానికులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్య లన్నీ జగన్ ప్రభుత్వం చేసిన హత్య లేనని ధ్వజమెత్తారు. అందుకే రైతులను ఆదుకోవడానికి, ఆత్మహత్యల నివారణ కోసం చంద్రబాబు గిట్టుబాటు ధర కల్పించబోతున్నారని తెలిపారు.

హారీష్ ఇంటింటా ప్రచారం

రాష్ట్రంలో పిల్లల భవిష్యత్ కోరుకునే వారందరి ఓటు ఈ ఎన్నికల్లో కూటమికేనని జీవీ ఆంజనేయులు కుమారుడు హరీష్ అన్నారు. ఆదివారం వినుకొండ 10వ వార్డు ఏబీఎం కాంపౌండ్‌లో కూటమి అభ్యర్థి, తన తండ్రి జీవీ ఆంజనేయులుకు మద్దతుగా హరీష్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి ప్రచార చిత్రాలను పంపిణీ చేశారు.

'భూములను లాక్కున్నా అడిగే వాడుండరు'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి మళ్ళీ అధికారంలోకి వస్తే జగన్మోహన్ రెడ్డి అందరి భూములను తాకట్టు పెడతారని భూములను లాక్కున్న అడిగేవారు ఉండరని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది కేంద్ర చట్టాలకు సంబంధం లేకుండా నీతి ఆయోగ్ పథకం కింద జగన్ స్వయంగా ఈ చట్టాన్ని తీసుకు వచ్చారన్నారు. వైసిపి కబ్జాల నుంచి ఆస్తు లను కాపాడుకోవాలంటే ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు.

'ప్రజల ఆశీర్వాదంతో టిడిపి జెండా ఎగరేస్తా'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇస్సపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అరవిందబాబు

సైకో పాలనను సాగనంపుతూ ప్రజల ఆశీర్వాదంతో నరస రావుపేట నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగుర వేస్తానని నరసరావుపేట ఉమ్మడి కూటమి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరస రావుపేట మండలంలోని ఇస్సపాలెంలో ఆది వారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా రూపొందించడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన కొందరు వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు.

'మా నాన్నను గెలిపించండి'

'మా నాన్నను గెలిపించండి' అంటూ డాక్టర్ చదలవాడ అరవిందబాబు కుమార్తె డాక్టర్ అమూల్య మండల కేంద్రం రొంపిచర్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 48 లక్షల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన యువత ఉంటే వారిలో 70 శాతం మంది నిరుద్యోగులుగానే బతుకు తున్నారని అన్నారు. ఆమె ప్రచారం చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో ఆమె అసహనానికి గురయ్యారు. నియోజకవర్గంలో అరవిందబాబు గెలుపు తథ్యమంటూ సెల్ ఫోన్ లైట్ లతో టిడిపి మేనిఫెస్టో వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నరసరావుపేటలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివ శంకర్ , సత్తెనపల్లిలో, పెదకూరపాడులో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఉద్యోగ ఉపాధ్యాయులు

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- పలు నియోజకవర్గాల్లో పర్యటించిన కలెక్టర్
- సత్తెనపల్లిలో సమయం మించినా క్యూలో 200 మంది
- ఎన్నికల సిబ్బంది తక్కువగా ఉండటంతో ఇబ్బంది

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆదివారం పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ లోతేటి జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించేందుకు సుడిగాలి పర్యటన చేశారు. పెదకూర పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించి అవసరం అయిన మౌలిక వస తులను అప్పటికప్పుడు ఏర్పాటు చేయిం చారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిశి తంగా పరిశీలించి సంబంధిత రిటర్నింగ్ అధికారికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సత్తెన పల్లి నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరి శీలించారు. అదేవిధంగా నరసరావుపేట ఎస్ ఎస్ ఎన్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించి ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులు హాజరైనందున పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను మరో రెండు పోలింగ్ సెంటర్లు విస్తృతపరిచి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సంబంధిత రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు.మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం వినుకొండ లయోలా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న నేపథ్యంలో అవసరమైన చోట అదనపు పోలింగ్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికలు విధులలో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు ఈ నెల 7 ,8 తేదీలలో అవకాశం కల్పి స్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఓటు హక్కు కలిగిన వారు ఫామ్-12 ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం పొందాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోస్టల్ బ్యాలెట్ ను విజయవంతం చేయాలన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్నికల అధికారులు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల విధులు నిర్వర్తించే సత్తెనపల్లి నియోజకవర్గ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారు. 1961 బ్యాలెట్ ఓట్లకు గాను 1243 పోలైనట్లు ఎన్నికల ఆర్ఓ చెప్పారు. బ్యాలెట్ బాక్స్ లను తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఉదయం 8 గంటల నుండే పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్యోగులు, ఉపాధ్యా యులు తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు బారులు తీరారు ఎన్నికల సిబ్బంది తక్కువగా ఉండటంతో ఉద్యో గులు తీవ్ర అసౌకర్యానికి గుర య్యారు. ఉక్కపోతతో మహిళా ఉద్యోగులు, ఉద్యో గులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి క్యూలో నిలబడాల్సి రావడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. కనీసం కూర్చునేందుకు కుర్చీలు కూడా లేని పరిస్థితి. ఫెసిలిటేషన్ సెంటర్లో వైద్య శిబిరం ఏర్పాటు చేయలేదు.క్యూలో నిల బడలేకపోయిన కొంత మంది ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించకుండానే వెళ్లి పోయారు. ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలె క్టర్ శివశంకర్ పర్యవేక్షించారు. రెండు పోలింగ్ కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేశారని ఉద్యోగులు, ఉపాధ్యాయులు కలె క్టర్‌కు ఫిర్యాదు చేయడంతో మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఎన్ని కల రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణను ఆదేశించారు అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో సుమారు 19 వేల మంది పైచిలుకు ఉద్యో గులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని అన్నారు. ఓటింగ్ సర ళిని వైసిపి అభ్యరి అంబటి రాంబాబు, కూటమి ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీ నారాయణ పరిశీలించారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పెదకూరపాడు నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమం టనిర్వహించారు. పోలింగ్ కేం ద్రాన్ని ఉదయం 9:30 గంటలకు కలెక్టర్ శివశంకర్ పరిశీలించారు. తాగునీరు ఏర్పాటు చేయా లని, ఇతర వసతులు కల్పించాలని ఆర్వో శ్రీరాములకు సూచిం చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మూడో పోలింగ్ కేంద్రాన్ని మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో కలెక్టర్ మాట్లా డుతూ పల్నాడు జిల్లాలో సాయంత్రం ఐదు గంటల వరకు ఉన్న వారందరికీ స్లిప్‌లు ఇచ్చి ఎంత టైం అయినా ఓటు వేసుకునే సౌక ర్యం ఉం దన్నారు. ఒక్కొక్క ఓటుకు మూడు నిముషాల సమయం పట్టడం వల్ల ఓటింగ్ నిదానంగా జరుగు తోందన్నారు.

964 ఓట్లు నమోదు

పెదకూరపాడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1162 పోస్టల్ బ్యాలెట్ల ఓట్లకు గాను 964 ఓట్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

స్వల్ప ఉద్రిక్తత

పోలింగ్ కేంద్రం వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. అధికారం పార్టీకి చెందినవారు పోలీసులను ఈ ప్రాంతమంతా ఖాళీ చేయాలని హుకుం జారీ చేశారు. దీంతో అక్కడే ఉన్న ప్రతిపక్షం వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

రేపు..పోలీస్ సిబ్బందికి

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగినట్లు ఆర్వో శ్యాంప్రసాద్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆయన విలేకర్లతో మాట్లా డుతూ సాయంత్రం 5 గంటల సమ యంలో 700 ఓట్లు పోలయ్యాయని, 300 పైగా ఓటర్లు క్యూలైన్లో ఉన్నా రని అన్నారు. సోమవారం అత్యవసర సేవలు అందించే వారు ఓటు హక్కు విని యోగిం చుకోనున్నట్లు తెలిపారు. సోమ వారం సిఎం సభ పట్టణంలో ఉండటంతో పోలీస్ సిబ్బంది మంగళవారం ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

మాదలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చుక్కా చంద్రపాల్,సిపిఎం, సిపిఐ నాయకులు

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపితో అంటకాగుతున్న టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చుక్కా చంద్రపాల్ అన్నారు. ముప్పాళ్ళ మండలం మాదలలో సిపిఎం, సిపి ఐలతో కలిసి చుక్కా చంద్రపాల్ ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. వైసిపి పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో మునిగిపోయిందిని, మోడీ ఏలు బడిలో దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయిందని విమర్శించారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిని అయిన తనను, నరసరావుపేట ఎంపి అభ్యర్థి గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం సత్తెనపల్లి మండల కార్య దర్శి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నీరు కారుస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న ఎన్డీఏ కూటమికి బుద్ధి చెప్పాలని అన్నారు.

కార్యక్రమంలో సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, ముప్పాళ్ళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట ఆనంద్, సిపిఎం ముప్పాళ్ళ మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ, సిపిఐ కార్యదర్శి పి.ఇర్మియ, రాజుపాలెం మండల అధ్యక్షులు షేక్ ఆరిఫ్, సిపిఎం పట్టణ నాయకులు కె.శివదుర్గారావు, సత్తెనపల్లి నియోజక వర్గ బిసి సెల్ నాయకులు , మంగళపూర శంకర్ జట్టు శేఖర్ మైనార్టీ నాయకులు షేక్ సుభాని షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

కూటమి భూస్థాపితం కావడం ఖాయం: అంబటి రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనానికి ఎన్‌డిఎ కూటమి భూస్థాపితం కావడం ఖాయమని సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి, మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం ఆయన పర్యటించారు. వార్డుల్లో పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ చంద్రబాబు కూటమి చేస్తున్న ప్రచారాలను నమ్మొద్దని వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిం దని, కుల,మత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాయని నరసరావుపేట అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. నరసరావుపేటలోని 26,27,28,29,30,31,32 వార్డులలో రొంపి చర్ల మండలం వి.రెడ్డిపాలెం గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల విధులపై అవగాహన పెచుకోవాలి

గుంటూరులో మాట్లాడుతున్న ఎన్నికల అబ్జర్వర్ కార్తీక

ప్రజాశక్తి-గుంటూరు

ఎలక్షన్ పిఓలు, ఏపిఓలకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, పూర్తిగా అవగాహన పెంచుకోవాలని గుంటూరు తూర్పు, పశ్చిమ, తాడికొండ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు ఎస్.పి.కార్తీక అన్నారు. ఆదివారం స్థానిక ఏసి కాలేజిలో గుంటూరు తూర్పు నియోజకవర్గ పిఓలు, మైక్రో అబ్జర్వర్లకు జరుగుతున్న శిక్షణను రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్తీక మాట్లాడుతూ ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించటానికి శిక్షణ దోహదపడుతుందన్నారు. ప్రధానంగా ఎన్నికల సరళిలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కారాలపై శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు దృష్టి సారించాలన్నారు.కమిషనర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ పిఓలకు జరుగుతున్న శిక్షణలో ప్రధానంగా పోలింగ్ రోజు పూర్తి చేయాల్సిన వివిధ ఫారాలు, పిఓ డైరీ, మాక్ పోల్, ఈవిఎంల కనెక్షన్, ఈవిఎం కవర్లు, స్ట్రూట్ని కవర్లు తదితర అంశాలపై పిఓలు, ఏపిఓలు సమగ్రంగా తెలుసుకొని ఉండాలన్నారు. ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పీఓలు, ఏపీఓలకు రెండ్రోజులపాటు నిర్వహించే రెండో విడత శిక్షణా స్థానిక నిర్మల ఫార్మసీ కళాశాలలో ఆదివారం ప్రారంభమైంది. నియోజవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడూతూ ప్రత్యేకించి ఎనిమిది మంది మాస్టర్ ట్రైనర్ చేత డిస్ట్రిబ్యూషన్ సెంటర్ రిసెప్షన్ సెంటర్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏ విధంగా పనిచేయాలో ఈవీఎంలు గురించి శిక్షణిస్తామన్నారు. మొదటిరోజు 392 మంది పిఓలు, ఏపిఓలకు శిక్షణ ఇచ్చారు. ఈవీఎంఎస్ కమిషనింగ్ ప్రక్రియ రిటర్నింగ్ అధికారి వారి పర్యవేక్షణలో ఏ విధంగా చేస్తున్నారో? ఎన్నికల పరిశీలకులు నీరజ్ కుమార్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను నిర్మల హైస్కూల్ నందు నియోజకవర్గం వారీగా ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు.

మంగళగిరి శిక్షణలో ఆర్ఓ రాజకుమారి

బెదిరింపులకు భయపడం

ప్రజాశక్తి - మంగళగిరి

తానెవరి బెదిరింపులకూ భయపడబోనని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాధికారం కోసం పోరాడుతూనే ఉంటానని ఎఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జంజనం కోటేశ్వరావు అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయాలను రెండు కుటుంబాలు నాలుగు పార్టీలు శాసిస్తు దోసుకు తింటున్నాయని, వీరికి వ్యతిరేకంగా రాష్ట్ర జనాభాలో 80 శాతం ఉన్నవారి పక్షాన తాము నిలబడ్డామని ఆయన చెప్పారు.

నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

గల్లా మహాలక్ష్మికి పలువురు నివాళి

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని హరిశ్చంద్రపురం గ్రామ మాజీ సర్పంచ్ గల్లా వెంకటేశ్వర్లు భార్య మహాలక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఆదివారం నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్, వైర్ పర్సన్ రాయపాటి శ్రీనివాస్, కూచిపూడి విజయ, తాడికొండ నియోజకవర్గ కాపునాడు అధ్యక్షులు దాసరి రంగారావు, మేరీ మాత ఇంగ్లీష్ మీడియం యాజమాన్యం హాజరయ్యారు. మహాలక్ష్మి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు.

అంబటి మురళీకృష్ణ కుటుంబం ప్రచారం

ప్రజాశక్తి- పొన్నూరు

పొన్నూరు ఎమ్మెల్యేగా అంబటి మురళీకృష్ణను, గుంటూరు ఎంపీగా కిలారి వెంకట రోశయ్యను గెలిపించాలని కోరుతూ మురళీకృష్ణ కుటుంబ సభ్యులతో పాటు కౌన్సిలర్లు స్థానిక 22,23 వార్డుల్లో ఆదివారం ప్రచారం చేశారు. వైసిపి సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఎంపీపీ భవనం పద్మలీల, ప్రత్యూష, సందీప్, ప్రశాంతి, మాజీ కౌన్సిలర్లు, ఇతర నాయకులుపాల్గొన్నారు.

సుభిక్ష పాలన కోసమే కూటమి ఏర్పాటు : మనోహర్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎన్‌డిఎ కూటమి తరపున తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ఆదివారం పలు సంఘాలతో సమావేశమయ్యారు. కొత్తపేట నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ మండపంలో బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం 12వ వార్డు సత్యసాయి బాబా కమ్యూనిటీ హాలులో తెనాలి నియోజకవర్గ భట్టరాజుల ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. భవిష్యత్తు తరాలకు సుభిక్ష పాలన అందించాలనే లక్ష్యంతో కూటమి ఏర్పడిందని, వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించే బాధ్యత నియోజకవర్గ ఓటర్లపై ఉందని అన్నారు. తనతోపాటు గుంటూరు ఎంపీగా టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గెలిపించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, గౌడ సంఘ నాయకులు గిరి గణేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు టి.హరిప్రసాద్, జె.మహేష్, కె.కోటేశ్వరరావు, కె.ఆంజనేయరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

తూములూరుకు చెందిన ఆడపా నారాయణరెడ్డి, మరికొందరు వైసిపిని వీడి జనసేనలో చేరగా ఆయనకు పార్టీ కండువాను కప్పిన నాదెండ్ల మనోహర్ పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి అధికారంలోకి వచ్చాక గుంటూరు జిల్లా కృష్ణాజిల్లా నడుమ కృష్ణ నదిలో చెక్ డ్యాం నిర్మిస్తామని చెప్పారు. జనసేన మండల అధ్యక్షులు వెంకయ్య నాయుడు, బి.వేణుగోపాల్‌రెడ్డి, బి.కిషోర్‌రెడ్డి, టిడిపి నాయకులు కె.గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మరో కెబిఆర్ పార్క్‌లా ఎకో పార్కును చేస్తాం : బ్రాహ్మణి

పార్కులో పర్యటిస్తున్న నారా బ్రాహ్మణి

ప్రజాశక్తి - మంగళగిరి

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ ఆవరణలోని ఎకో పార్క్‌ను నారా బ్రాహ్మణి ఆదివారం సందర్శించారు. వాకర్స్‌తో ముఖాముఖీ నిర్వహించారు. గడిచిన ఐదేళ్లుగా ఈ పార్క్ నిర్వహణకు తమ సొంత డబ్బులు పెట్టుకుంటున్నామని ప్రభుత్వం నుంచి సహకారంలేదని వాకర్స్ బ్రాహ్మణి దృష్టికి తెచ్చారు. పార్క్ ప్రవేశ రుసుం రద్దు చేయాలని, ట్రాక్‌లు నిర్మించాలని, మంగళగిరిలో వాకర్స్ సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం కేటాయించి షెడ్డు నిర్మించాలని వాకర్స్ కోరారు. సానుకూలంగా స్పందించిన బ్రాహ్మణి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎకో పార్క్‌ను మరో కేబీఆర్ పార్క్‌లా తీర్చిదిద్దుతామన్నారు. మంగళగిరి అభివృద్ధిపై నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారని, ఇక్కడి ప్రజలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టి.జానకిదేవి, ఐ.ఆశాబాల, ఎ.భూలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు డిమాండ్ చేశారు. లోకేష్‌ను గెలిపించాలని కోరుతూ దుగ్గిరాలలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 14 సమస్యాత్మక నియోజక వర్గాలను ప్రకటించిందని నిజానికి 50 నుండి 60 నియోజకవర్గాలు సమస్యాత్మకమైనవని చెప్పారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, వైసిపి ఓటమి ఖాయమని అన్నారు. టిడిపి అధికారంలోని వచ్చిన వెంటనే రాజధాని నిర్మాణం చేపడతామని చెప్పారు. డిజిపిని ఈసీ వేటివేయటం హర్షించదగిన విషయమేందని అయితే పూర్తిస్థాయిలో పనులు చేయించుకొని ఈ చేపట్టిందన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.వెంకటరావు, జి.శ్రీనివాస్, జె.సుబ్బారావు, వి.నరసింహారావు, ఝాన్సీ, బాబురావు, నరేంద్ర, బాషా, జున్నుఖాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

లోకేష్‌ను 53 వేల మెజార్టీతో గెలిపించుకుంటామని టిడిపి రూరల్ మండల అధ్యక్షులు టి.పార్థసారధి, టిడిపి రాష్ట్ర బీసీ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్ అన్నారు. మండలంలోని నవులూరులో ఆదివారం నిర్వహించిన యాదవుల సమన్వయ సమావేశానికి టిడిపి గ్రామ అధ్యక్షులు ఆర్.కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. పార్థసారధి, సుందర్రావు యాదవ్ మాట్లాడుతూ రాజధాని రైతులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డిని ఓట్లతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిన లోకేష్‌ను ప్రజలందరూ ఆదరిస్తున్నారని చెప్పారు. నవులూరులో 10 వేల పైచిలుకు ఉన్న యాదవ ఓట్లు మొత్తం లోకేష్‌కు వేయాలని కోరారు. వైసిపి హయాంలో యాదవుల పైనే దాడులు ఎక్కువ జరిగాయని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. బి.నాగరాజు, సిహెచ్.కోటేశ్వరరావు, టి.సాంబయ్య, ఉల్లయ్య, ఎం.వెంకట్ పాల్గొన్నారు.

లోకేష్ ఎంట్రీతోనే హత్యా రాజకీయాలు : లక్ష్మీపార్వతి

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి నులకపేట, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో వైసిపి మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి మురుగుడు లావణ్య ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ మంగళగిరిలో లోకేష్ ఎంట్రీతోనే హత్య రాజకీయాలు మొదలయ్యాయని, దీనికి ఉదాహరణ వెంకటరెడ్డి హత్యని అన్నారు. చంద్రబాబు, నారా లోకేష్ హింసా రాజకీయాలకు పాల్పడే వ్యక్తులని విమర్శించారు. ఫైబర్ గ్రిడ్ కేసులో లోకేష్ దొంగ అని ఆరోపించారు. రాజధాని భూములు, అపుటర్ రింగ్ రోడ్డు కేసుల్లో నారా లోకేష్, అప్పటి మంత్రి నారాయణ, పుల్లారావు ఉన్నారని తెలిపారు. ఎన్నికలయ్యాక చంద్రబాబు లోకేష్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బిజెపి పార్టీకి చెందిందని చెప్పారు. బిజెపిని చంద్రబాబు ఎందుకు ప్రశ్నించట్లేదన్నారు. అవినీతికి, దుర్మార్గానికి మారుపేరే చంద్రబాబు అన్నారు. అటువంటి వ్యక్తి రాజకీయ లబ్ధి కోసమే వైసీపీపై విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - మంగళగిరి : స్థానిక 31వ వార్డు పార్క్ రోడ్డులో ఆదివారం రాత్రి మాజీ కౌన్సిలర్ షేక్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కాంద్రు కమల, వైసిపి నాయకులు మురుగుడు సత్యం సమక్షంలో స్థానిక ముస్లిమ్ యువకులు సయ్యద్ ఖాసిం, షేక్ అజ్రు, ఉస్మాన్, బాజీలతోపాటు సుమారు 200 మంది వైసిపిలో చేరారు. అనంతరం జరిగిన సభలో కాంద్రు కమల మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సెక్యులరిజంతో ముందుకు వెళ్తున్నారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ ఇస్మాయిల్, పటాన్ అష్రాఫ్ ఖాన్, షేక్ నాగుల్, అక్బర్ ఆలీ, ముస్లిం యూత్ ప్రతినిధులు సయ్యద్ ఖాసిం, షేక్ అజ్రు, ఉస్మాన్, బాజీ, భాషా, అమీర్, జాన్‌సైదా పాల్గొన్నారు.

నవ్వుతో శరీరంలో రసాయన మార్పులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి : ప్రపంచం నవ్వుల దినోత్సవం సందర్భంగా ఆదివారం లాఫింగ్ ప్రదర్శనలు చేస్తూ ఎన్టీఆర్ స్టేడియం సందడి చేశారు. లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపకులు లాల్ వజీర్ మాట్లాడుతూ నవ్వు వల్ల మన శరీరంలో రసాయన మార్పులు జరుగుతాయని తెలిపారు. నవ్వుకు కులం, మతం, భాషా, ప్రాంతం అనేవి ఉండవని అన్నారు. ఎప్పుడూ ఆనందంగా నవ్వుతూ ఉండాలని కోరారు. మొక్కలు పెంచాలన్నారు. పి.శివప్రసాద్, లక్ష్మి, ధర్మకిశోర్, సంధ్య, కమల, కృష్ణవేణి, రత్నం, సుబ్బారావు, శ్రీనివాస్, నాగేశ్వరావు, సౌరయ్య, బాలమ, జయమ్మ పాల్గొన్నారు.

ఇంగ్లీష్, లెక్కలపై శిక్షణ

ప్రజాశక్తి-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో అమరావతి ఐకాన్ కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరంలో ఆదివారం ఇంగ్లీష్, లెక్కలపై ఆదివారం బాలలకు అవగాహన కల్పించారు. సులభతరంగా ఇంగ్లీష్, లెక్కలు ఎలా చేయాలని అనే దానిపై ఎస్.బాలకృష్ణారావు, ఎస్.లెనిన్‌బాబు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ రమ్య, కల్యాణి పాల్గొన్నారు.

పిడుగు పడి ఇద్దరికి గాయాలు - 50 మేకలు మృతి

ప్రజాశక్తి-దుర్గి

ఆదివారం మధ్యాహ్నం పిడుగుపాటుకు గురై ఇద్దరు వ్యక్తులు గాయపడగా, 50 మేకలు మృతి చెందాయి. దుర్గి మండలంలోని కాకిరాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాకిరాల కి చెందిన రాముడు, కొంగ లక్ష్మీనారాయణ, బూతూరి లక్ష్మయ్య అనే ముగ్గురు వ్యక్తులు మేకలు మేపుకునేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఆదివారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన జల్లులతోపాటు పిడుగు పడటంతో లక్ష్మీనారాయణ,లక్ష్మయ్యలు గాయాల పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు వారిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం నరసరావుపేటకు రిఫర్ చేశారు.

ఓటు వేయటం ఉద్యోగి బాధ్యత

ప్రజాశక్తి-గుంటూరు

ఐక్యవేదిక చైర్మన్ కె.ఆర్.సూర్యనారాయణ

ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగి, వారి కుటుంబ సభ్యులు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి చైతన్య వంతమైన సమాజ నిర్మాణం, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కావాలని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్యవేదిక చైర్మన్ కె.ఆర్.సూర్యనారాయణ పిలుపునిచ్చారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి 11వ తేదీ వరకూ ఫెసిలిటెషన్ సెంటర్లను కొనసాగించాలని ఈసీకి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జిల్లా చైర్మన్ చాంద్‌బాషా అధ్యక్షతన చైతన్య సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులకు బకాయిలుగా ఉన్న రూ.25వేల కోట్లు చెల్లింపు, ఆర్టిసి విలీన సమస్యల పరిష్కారం, కాంట్రాక్ట్, కంటింజెంట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లింపు, సకాలంలో పిఆర్‌సి అమలు, డిఏల అమలు, సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయటం పెన్షనర్లకు ఎడిషన్ క్వాంటం ఆఫ్ పెన్షన్ చెల్లింపు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్‌లు ప్రొఫెషనల్ డిక్లరేషన్ అలస్యం అయినందున ఆ సమయంలో రావాల్సిన జీతాలు చెల్లించాలని, ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఉద్యోగికి రూ.3 నుండి రూ.5 లక్షల వరకూ బకాయిలు ఉన్నాయన్నారు. వీటిపై ఎవ్వరూ స్పష్టమైన హామీ ఇవ్వట్లేదన్నారు. 30 ఏళ్లు సర్వీసుకు తన పదవీ విరమణ సమయంలో హాయిగా జీవించడానికి కావాల్సిన ఏర్పాట్లను ప్రభుత్వం చేయాలని, వాటిలో మొదటిది పెన్షన్ చెల్లింపు ఉద్యోగ హక్కుగా ఉందని, కానీ సిపిఎస్ ఉద్యోగులకు పదవి విరమణ చేసిన అనంతరం ఆసరా పెన్షన్ కంటే తక్కువగా రూ.2వేలు, రూ.3వేలు పెన్షన్ తీసుకోవటం ఉద్యోగుల్లో ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ఉద్యోగులు రోజువారీ సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, ఈ సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ వ్యవస్థ ఏర్పాటు చేయాలి అన్నారు.ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయించాలని, సకాలంలో పీ ఆర్ సి అమలు చేయాలని కరువు భత్యం సకాలంలో చెల్లించాలి అని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రటరీ జనరల్ బాజీ పఠాన్, ఉపాధ్యక్షులు కేదారేశ్వరరావు, పాపారావు, రమేష్‌బాబు, రవీంద్ర బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగంటి శ్రీనివాసరావు అబ్దుల్ రజాక్, జిల్లా సహా అధ్యక్షులు ఎల్.మహేష్ బాబు పాల్గొన్నారు.

గుంటూరు తూర్పులో పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ప్రారంభమైంది. స్థానిక ఏసీ కాలేజీలో పిఓలు, ఎపిఓలకు శిక్షణ అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు. ఓటర్ల కోసం మొత్తం 6 కౌంటర్లు ఏర్పాటు చేశారు. అందులో 4 గుంటూరు తూర్పు నియోజకవర్గానికి, 2 ఇతర నియోజక వర్గాల ఓటర్ల కోసం కేటాయించారు. స్థానిక నియోజకవర్గంలో విధులు కేటాయించిన ఆయా ఉద్యోగులు ఏ నియోజకర్గానికి చెందిన వారైనా సరే ఇక్కడే ఓటు వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులకు ఈసీ నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఈనెల 5 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్లు స్వీకరిస్తామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వర్ ఎస్.పి.కార్తీక, కీర్తి చేకూరి కలిసి సందర్శించారు. 5, 6 తేదీల్లో పిఓ, ఏపిఓలు, మైక్రో అబ్జర్వర్‌లకు శిక్షణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ చేయడానికి ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. 7వ తేదీ ఓపిఓలు, 8వ తేదీ పోలీసులు, ఎన్నికల విధులు కేటాయించబడిన ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌కి ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే ఎన్నికల విధుల్లో ఉండి ఫారం-12 దరఖాస్తు చేసుకోని ఉద్యోగులు ఈనెల 7,8 తేదీల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

భూ యాజమాన్య హక్కు చట్టం ప్రజల పాలిట శాపం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విశ్రాంత ఐఎఎస్ డాక్టర్ పి.కృష్ణయ్య

రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య హక్కు చట్టంను అమలు చేస్తే ప్రజల పాలిట శాపంగా మారుతుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ పి. కృష్ణయ్య పేర్కొన్నారు. జనచైతన్య వేదిక హాలులో భూ యాజమాన్య హక్కు చట్టం అమలు పూర్వ పరాలు – సమస్యలు అనే అంశంపై ఆదివారం జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. కృష్ణయ్య ప్రసంగిస్తూ చట్టంలో చెప్పిన నిర్దిష్ట కాలంలో లీజులు, తనఖాలు, ఇతర అన్యాక్రాంతాలు, క్రయ విక్రయాలను భూమి ఆస్తి హక్కు అధికారి వద్ద నమోదు చేయడంలో ఆస్తి యాజమానులు విఫలమైతే ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ.50 జరిమానా విధించడాన్ని తీవ్రంగా ఖండించారు. భూ హక్కుల నిర్ధారణ, వివాదాల పరిష్కారాలను స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయస్థానాలను నుంచి తొలగించి ,ప్రభుత్వం వారి ఆధీనంలో ఉన్న వారి కనుసన్నలలో పనిచేసే రెవెన్యూ అధికారులకు పూర్తి అధికారాలను సంక్రమింప చేయటం ద్వారా అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమౌతాయన్నారు.

ప్రజల ఆస్తులను రక్షించాల్సిన ప్రభుత్వాలు వాటిని భక్షించే విధంగా నిబంధనలు కొత్త చట్టంలో పొందుపరచడం ఆక్షేపనీయమన్నారు. సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. దివాకర్ బాబు ప్రసంగిస్తూ భూహక్కు కొత్త చట్టం దళితులు, గిరిజనులు, బలహీనవర్గాల వారు, నిరీక్షరాస్యుల ప్రయోజనాలను దెబ్బ తీస్తుందన్నారు. లబ్ధిదారుల పేర్లలో మార్పులు, చేర్పులు సంబంధిత రిజిస్టర్ లో చేర్చినప్పుడు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కేవలం ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రకటించి చేతులు దులుపుకోవడం హాస్యాస్పదమన్నారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ప్రజలలో ఎలాంటి చర్చ జరపకుండా హడావుడిగా భూహక్కు చట్టమును తీసుకొని రావడాన్ని ప్రశ్నించారు. అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న రెవెన్యూ యంత్రాంగం చేతిలో భూహక్కు చట్టాన్ని ఉంచటం, న్యాయవ్యవస్థను దూరంగా ఉంచటం సహేతుకం కాదన్నారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్ర ప్రసాద్ ప్రసంగిస్తూ ఉన్నత న్యాయస్థానాలు భూహక్కు విషయాలలో ఇచ్చిన తీర్పులను ఏడు రోజులలో అధికారుల వద్ద నమోదు చేసుకోకపోతే ఆ తీర్పులను అంగీకరించ లేమని పేర్కొనడం రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్గిస్తుందన్నారు. హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసులు ప్రసంగిస్తూ ప్రపంచ బ్యాంక్ ఆదేశాల కనుగుణంగా నీతి ఆయోగ్ రూపొందించిన నమూనా చట్టానికి మరిన్ని కఠిన నిబంధనలు పొందుపరిచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూ హక్కు చట్టాలను రూపొందించడాన్ని అన్ని వర్గాల ప్రజలు నిరసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పౌర హక్కుల సంఘం నేత పి రాజారావు, ప్రోగ్రెసివ్ ఫోరం నేత పి వి మల్లికార్జునరావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్, రేటు పేయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఓ.నారాయణరెడ్డి, విద్యావేత్త ప్రొఫెసర్ డిఏ ఆర్.సుబ్రహ్మణ్యం, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కెవికె సురేష్, సిహెచ్.రవీంద్రబాబు, చుక్కపల్లి రమేష్, హైకోర్టు న్యాయవాది వివి లక్ష్మీనారాయణ ప్రసంగించారు.

మాట్లాడుతున్న డాక్టర్ పి.కృష్ణయ్య

ఎర్రజెండా ఉంటేనే పేదలకు న్యాయం

సిఐటియు రాష్ట్ర నాయకులు వి.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

పేదలకు అండగా ఎర్ర జెండా ఉంటేనే న్యాయం జరుగుతుందని సిఐటియు రాష్ట్ర నాయకులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న కేబీ భవన్ లో సిఐటియు తాడేపల్లి మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంత రెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో గత పదేళ్లుగా మతోన్మాద బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండి దేశ సంపదను దోచుకు తింటోందని అన్నారు. మోడీ అధికారంలోకి రాకముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యో గాలు కల్పిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగాలు చూపించకుండా మోసం చేశారని అన్నారు. ప్రస్తుతం 26 కోట్ల మంది నిరుద్యోగులు గా మారారని అన్నారు. పారిశ్రామిక రంగం నిర్వీర్యం అవడానికి ప్రధాన కారణం మోడీ విధానాలే అని, ప్రభుత్వ రంగ సంస్థలను పారిశ్రామిక రంగాలను మోడీ అమ్మేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడం, 78 వేల కోట్ల చెస్ ను కార్మికులకు ఖర్చు పెట్టకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు మళ్లించుకోవడం, టిడిపి హయాంలో చంద్రన్న బీమాకు, వైసిపి ప్రభుత్వం వైయస్సార్ బీమాకు భవన నిర్మాణ కార్మికుల డబ్బులే దారి మళ్లించడంపై విమర్శలు చేశారు. కానీ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పూర్తిగా వర్తింప చేయలేదని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులను ఫస్ట్ వారియర్స్ గా గుర్తించామని చెప్పిన ప్రభుత్వాలు ఒక నెల జీతం కూడా వారికి అదనంగా ఇవ్వలేదని అన్నారు. కష్టజీవుల ఆదాయాలు పెంచకుండా, దేశంలో బడా పారిశ్రామికవేత్తలైన అదాని అంబానీ టాటా బిర్లా ఆదాయాలు మాత్రం రెట్టింపు అయ్యాయని విమర్శించారు. నిరుద్యోగం, దేశ అభివృద్ధి గురించి మాట్లాడకుండా, ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామని, రాజ్యాంగాన్ని మార్చివేస్తామని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో స్త్రీలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ తరుపున వామపక్ష అభ్యర్థులు పోటీ చేస్తున్నారని ఆయన అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే, సమస్యలపై గళం విప్పే ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై నోరు విప్పని టిడిపి వైసిపి, పార్టీలు నేడు మోడీ భజన చేస్తూ ఎన్డీఏ కూటమిగా ఏర్పడడం దుర్మార్గమన్నారు. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా రంగంలోని చట్టాలను మార్పు చేశారని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచడంతో రవాణా రంగంపై భారం పడి, మోటార్ రంగం కార్మికులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ కార్మిక వ్యతిరేక చట్టాల వలన భవిష్యత్తులో మోటారురంగం కార్మికులు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. సమావేశంలో ఆర్‌వి.నరసింహారావు, వై.రాధా కృష్ణ, బి.ముత్యాలరావు, ఏపూరి గోపాలరావు, కె.వెంకటేశ్వరరావు, ఎ.రంగారావు, కె.సాంబశివరావు, పున్న, మరియబాబు, రఫీ, బాష, ఎస్.కె గన్, సంపోను, రాజ్ కుమార్, భార్గవ్, జేమ్స్ పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌లో 2069 ఓట్లు పోలింగ్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో హోం ఓటింగ్ ఎంచుకున్న వారికి సంబంధించి ఆదివారం మంగళగిరిలో 124, పొన్నూరులో 21 కలిపి 145 ఓట్లు పోల్ అయ్యాయి. 3, 4 తేదీల్లో జరిగిన పోలింగ్‌లో 1924 ఓట్లు పోల్ అయ్యాయి. మొత్తం 2348 మందికి హోం ఓటింగ్‌ను ఎంచుకోగా ఇప్పటి వరకూ 2069 మంది ఓటు వేశారు. ఇప్పటి వరకూ తాడికొండ నియోజకవర్గంలో 336, మంగళగిరి 440, పొన్నూరు 284, తెనాలి 344, ప్రత్తిపాడు 360, గుంటూరు వెస్ట్ 210, గుంటూరు ఈస్ట్ 95 ఓట్లు పోల్ అయ్యాయి. జిల్లాలో ఇంకా 279 ఓట్లు పోల్ కావాల్సి ఉంది.